క్లుప్తంగా

ఎమ్మెల్యే అభినందన



ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ ఎస్‌ఆర్‌టీ కాలనీ నూతన కార్యవర్గాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠాజైసింహులు సన్మానించారు. ఇటీవల అధ్యక్షుడిగా ఎన్నికైన విజయారావు, కార్యవర్గ సభ్యులు భలీ్వర్‌కుమార్ జనపాల్, మధు, శశికళ, అనిల్ అబ్రహం, నాను, రత్నాకర్, జోయల్, నఫీసా, కళావతి, సోమలక్ష్మి, చిట్టమ్మ, సుహాసిని, బంగారం తదితరులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



నల్లకుంట: భారత రాజ్యాంగం ద్వారా మనదేశానికి గణతంత్ర్య ప్రతిపత్తి వచ్చిందని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీఆర్‌పీఎస్) హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుధాకర్ అన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం ఏర్పడిందన్నారు. ఆ రోజు జాతీయపతాక ఆవిష్కరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫోటోను ఏర్పాటు చేసి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్యామలాదేవీ నవరాత్రి ఉత్సవాలు



ముషీరాబాద్: ముషీరాబాద్‌లో శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలను శక్తిపీఠం గ్రేటర్ హైదరాబాద్ ట్రస్టీ చైర్మన్ శక్తి ఆనందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం గణపతిహోమం, శ్యామలదేవి అష్టోత్తరం, లలితపారాయణాన్ని చేపట్టి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు టీ.సోమన్, పూసగోరక్‌నాథ్, బిక్షపతియాదవ్, సదా, శ్రీనివాస్, బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే నీటి సరఫరాలో ఇబ్బందులు

హయత్‌నగర్: నాలా నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే మంచి నీటి పైపులు పగిలిపోతున్నాయని, దీంతో పలు కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచిపోతోందని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని తొర్రూర్ రోడ్డులో జరుగుతున్న నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలా నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆరోపించారు. ఇష్టానుసారంగా తవ్వకాలు జరపడంతో భూమి లోపల ఉన్న మంచి నీటి పైపులు పగిలిపోయాయన్నారు. ఈ కారణంగా పలు కాలనీలకు నాలుగురోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. కాంట్రాక్టర్ వెంటనే పైపులైన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్: పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే పైసా ఖర్చు లేకుండా కంటి పరీక్షలు చేయిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, బీఆర్‌ఎస్ నాయకులు మురుకుంట్ల అరవింద్, పెండ్యాల నగేష్ అన్నారు. మంగళవారం ఆర్‌కేపురం డివిజన్ శ్రీకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి జబ్బులతో బాధపడుతున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలో విజయవంతంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శేఖర్ కొండ శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, అల్లావుద్దీన్ పటేల్, ఫరీద్ పాషా, దుబ్బాక శేఖర్, మహమ్మద్ షఫీ, పదిల శంకర్, శ్రీనివాస్ గుప్తా మురళీధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం



నాదస్వర విద్వాంసులను సన్మానిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: తెలుగులో కీర్తనలు రచించిన త్యాగరాజస్వామి తమిళులు తమ వాడిగా చేసుకుని ఆయనను ఆరాధిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బీ.సీ.కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభ ప్రధాన వేదికలో వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం తెలంగాణ మంగళవాద్యకళాకారుల సంఘం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాదస్వర కళాకారులు వారి కీర్తనలకు మరింత శ్రావ్యత చేకూరుస్తున్నారన్నారు.

- త్యాగరాజస్వామి పంచరత్నకీర్తనలు సంగీత ప్రపంచంలోనే అరుదైనవిగా గుర్తింపు పొందాయని ఆయన వల్లే శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్ట వచ్చిందని వివరించారు.
- ఆయన రచించిన 800 కీర్తనలలో ఎక్కువగా మాతృభాష తెలుగులోనే రచించడం తెలుగు జాతికి ఆయన ఇచ్చిన గొప్పవరమన్నారు.
- బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ఈ సభ ఏర్పడిందని నాదస్వర ఇతర వాయిద్యకుల వృత్తుల వారు వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.
- నాదస్వరం శారీరక మానసిక శ్రమతో కూడుకున్నదని ఆధునిక కాలంలో దీనికి తగిన పరికర రూపకల్పన అవకాశాలను పరిశీలించాలని ఆయన సూచించారు.
- ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని హామీ ఇచ్చారు. రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రావిచారి మాట్లాడుతూ.. నాదవాద్యకళాకారులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలన్నారు.
- కళాకారుల వృత్తి, నైపుణ్యం పెంచుకునేందుకు నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర నాయీబ్రహ్మణ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డోలు, నాదస్వరం వృత్తి కళాకారులైన నాయీబ్రహ్మణుల ఆత్మగౌరవ భవనానికి స్థలం కేటాయించి నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా సభలో నాయిబ్రహ్మణ ప్రముఖులను సత్కరించారు. చెన్నారావు, మాజీ కార్పొరేటర్ బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర నాయీబ్రహ్మణ సంఘ నాయకులు బాలకృష్ణ, వికాస్, ధన్‌రాజ్, నర్సింహరావు, సుధాకర్, అనంద్, వినోద్, మోహన్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ వినూత్న నిరసన



నారాయణగూడలో విద్యార్థుల అర్ధనగ్న ప్రదర్శన

కాచిగూడ: ఏబీవీపీ తెలంగాణ రాష్ట్రశాఖ పిలుపు మేరకు విద్యార్థులు నారాయణగూడలో మానవహారం, అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర లా ఫోరం కన్వీనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేళ్లయినా రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. అన్ని రంగాల్లో విద్యార్థులను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారన్నారు.

- విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని దీంతో విద్యార్థులు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.
- సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ గురించి హైకోర్టులో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతూ ఇష్టానుసారంగా పెంచిన ఇంజినీరింగ్, లా కళాశాల ఫీజులను తగ్గించి ప్రభుత్వమే పూర్తి ఫీజులు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల బిల్డింగ్‌లు అధిక స్థాయిలో శిథిలావస్థలకు చేరి పడిపోయే పరిస్థితి నెలకొందని కనీస మౌలిక వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.
- ఒకే టాయిలెట్‌ను కళాశాల మొత్తం ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం కళాశాలల పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని 300 గురుకులాల నూతన సొంత భవనాలను నిర్మించి కనీస మౌలిక వసతులను కల్పించాలన్నారు.
- వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే సరైన చికిత్స అందక ఎంతోమంది అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏబీవీపీ సిటీ జాయింట్ సెక్రటరీ కొండా సాయిప్రసాద్, సాయిధన్‌రాజ్, వినయ్, చరణ్, రిషికేష్, ఫణీంద్ర, సన్నీ, సాయితేజ, వెంకట సాయి, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



డైరీ, కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి మల్లారెడ్డి, యూనియన్ నాయకులు

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కేలండర్‌ను కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళారెడ్డి ఆవిష్కరించారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రొఫెసర్ డా.జ్యోతిలక్ష్మీ, ప్రొఫెసర్ డా.సుధారాణి, బీ.ఎల్ క్రిష్ణకుమారి, మైక్రో బయాలజీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

చిక్కడపల్లి: ఉద్యోగులు అకింతభావంతో పనిచేసి సమాజ సంక్షేమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర కార్మికశాఖమంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ యూనియన్ నూతన డైరీ, కేలండర్‌ను మంగళవారం మంత్రి ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షుడు జాసన్, సంయుక్త కార్యదర్శి జీ.బీఎస్. స్వామి, సత్యనారాయణరెడ్డి, సీహెచ్ వెంకటరెడ్డి, ఎస్.వెంకటరమణ ఇతర సహ కార్మికశాఖ కమిషనర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి



మాట్లాడుతున్న టీఎస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాణి కుముదిని

అంబర్‌పేట: వృత్తి విద్య కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామికరంగంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాణి కుముదిని ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం శివం రోడ్డులోని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో 'నేషనల్ అప్రెంటిషిప్ అవెర్నెస్ వర్క్‌షాప్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మొత్తం 36 రాష్ట్రాల నుంచి 250 అంశాలను ఈ వర్క్‌షాప్‌లో ప్రదర్శించగా.. ఇలాంటి వాటిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పరిశ్రమలకు నేరుగా అవసరాలు తీర్చే వృత్తివిద్య కోర్సులను మరింతగా తీర్చిదిద్దాలని సూచించారు. ఏటీఐ రిజినల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ప్రతినిధులు జీఆర్.సూర్యరాజ్, ఎస్.రాజ, లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అంబర్‌పేట: నియోజకవర్గంలో రోడ్ల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట్ డివిజన్ నరేంద్రనగర్‌లో రూ.25 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కమ్యూనిటీహాల్ షెడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పనులను సకాలంలో పూర్తిచేసి స్థానికుల ఇబ్బందులను తొలగించాలని అధికారులకు సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు సిద్ధార్థముదిరాజ్, ఎర్రబోలు నర్సింహరెడ్డి, ఆంజనేయులు, ప్రవీణ్‌పటేల్‌తో పాటు జలమండలి అధికారులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కవాడిగూడ: భోలక్‌పూర్ హౌస్ సమీపంలో డ్రైనేజీ, వరదనీటి సమస్య పరిష్కారానికి నూతన పైప్‌లైన్‌ను నిర్మించాలని కవాడిగూడ, ముషీరాబాద్ ట్రేడర్స్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు సంజీవ్‌కుమార్‌లు ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారిగణేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన

కాచిగూడ: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సవిత సూచించారు. ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ బేగంపేట ఏసీపీ శంకర్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం బర్కత్‌పురాలోని స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాలు నడపాలని మైనర్లు వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ స్టాఫ్ లైన్ వద్ద ఆపాలని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ఫ్రీ లెఫ్ట్‌ను వదిలేయాలన్నారు. విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు క్రిష్ణ, పద్మావతి, స్కూల్ డీన్ రమేష్ మారీ, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి



ముషీరాబాద్: భరత్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలని సీపీఎం నేత దశరథ్, జలమండలి జీఎం రామకృష్ణను కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దశాబ్దకాలంగా పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారికి సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన పైప్‌లైన్‌ను వేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. సీపీఎం ముషీరాబాద్ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు నాయకులు నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీబాగ్‌లో జలమండలి అధికారుల పర్యటన

అంబర్‌పేట: గోల్నాక డివిజన్‌లో ఇటీవల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించిన విషయం తెలిసిందే. నీటి సమస్యను జలమండలి ఎండీ దానకిశోర్ దృష్టికి ఆయన తీసుకెళ్లగా.. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం జలమండలి ఎండీ ఓఎస్‌డీ మజీద్ అష్ఫల్ ఖాద్రీబాగ్‌లో పర్యటించారు. స్థానిక భవాని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించి నీటి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. భవానీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, మూల రవీందర్‌గౌడ్ తదితరులున్నారు.



బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి



అంబర్‌పేట: బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని బాగ్‌అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. ఆత్మరక్షణ కోసం బాలికలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమన్నారు. మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాగ్ అంబర్‌పేట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణా కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ నాయకులు చుక్క జగన్, బాల్‌రాజ్, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

అంబర్‌పేటలో..

- అంబర్‌పేట్ డివిజన్ లకోటియా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవానికి కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థినులకు ఆర్థిక ప్రోత్సాహకం..

కాచిగూడ: బర్కత్‌పుర శ్యామలదేవి మహిళా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు డాక్టర్ ఎద్దుల కృష్ణారెడ్డి ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పేద పిల్లలు చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో వారి ఫీజులను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని వారు చదువుకుంటేనే దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, సర్వర్, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.



బాగ్‌అంబర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కును అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కవాడిగూడ: పేదలకు వైద్యసేవలు పొందడానికి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. దేశంలోని ప్రతీ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భారత్ కార్డు చెల్లుబాటు అవుతుందన్నారు. మంగళవారం కవాడిగూడకు చెందిన బ్రహ్మచారికి వైద్యసేవలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.51వేల చెక్కును అందజేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, ముషీరాబాద్ కన్వీనర్ రమేష్‌రాం, కవాడిగూడ అధ్యక్ష కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ప్రభాకర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుండెపోటుతో రైల్లో ప్రయాణికుడి మృతి..

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు గుండెపోటుతో మరణించిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని రాంగోపాల్‌పేటకు చెందిన ఎండీ వాజిద్‌సాహెబ్ (70) సోమవారం మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఏసీ బోగీలో కాచిగూడకు వస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం రైల్‌లోని టాయిలెట్‌లో పడి మృతి చెందాడు. గుండెపోటుతోనే మరణించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

మరో ఘటనలో నగదు బ్యాగు చోరీ..

రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలి నగదు బ్యాగును దుండగులు ఎత్తుకెళ్లారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. కడపకు చెందిన నాగూర్ బీ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం తిరుపతి ప్రత్యేక రైలులో నగరంలో వైద్య చికిత్స కోసం వస్తోంది. ఈ క్రమంలో రైలు గద్వాల్ స్టేషన్ వద్దకు రాగానే తన వద్ద రూ.70వేల నగదు ఉన్న బ్యాగు కనిపించలేదు. దీంతో బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వారు కేసునమోదు చేసి విచారణ నిమిత్తం కేసును మహబూబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.

ఎంఎంటీఎస్ రైల్లో సెల్‌ఫోన్..

ఎంఎంటీఎస్ రైల్లో ఓ వ్యక్తి సెల్ ఫోన్ చోరీకి గురైంది. మహమూద్ అలీ ఈ నెల 16న యాకుత్‌పురా రైల్వే స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా సెల్‌ఫోన్ కనిపించలేదు. దీంతో బాధితుడు మంగళవారం కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేటర్ పర్యటన

చిక్కడపల్లి: డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను మొదలు పెడతామని గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ అన్నారు. రూ.8,07000లతో నూతన సీసీ రోడ్లు పనులు ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం జీహెచ్‌ఎంసీ డీఈఈ సన్నీ జలమండలి అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. తాగునీటి సరఫరాలో ప్రెషర్ సమస్య ఉందని స్థానికులు ఆమెకు వివరించగా.. శాశ్వత పరిష్కారం చేపట్టాలని వాటర్‌బోర్డ్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్‌లకు కార్పొరేటర్ సూచించారు. బీజేపీ నగర యువనేత వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ఆనంద్‌రావు, బస్తీ వాసులు శివకుమార్, సురేందర్, సలావుద్దీన్, మహిళలు షేక్ మస్తాని, సంగమ్మ, బీటప్పా, రాధిక తదితరులున్నారు.

చైతన్యం నింపే పాటలు సమాజానికి అవసరం



అల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న తమ్మినేని వీరభద్రం

చిక్కడపల్లి: ప్రజల్లో చైతన్యం నింపే పాటలు సమాజానికి ఎంతో అవసరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వైభవ్ ట్యూన్స్ రూపొందించిన 'ఏమైపోతుంది దేశం' అనే అల్బమ్‌ను మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని ఎంబీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ, ప్రజలందరూ సమానం అనే భావన పెంపొందించేలా సామాజిక స్పృహ కలిగిన పాటలు రావాలని ఆయన అన్నారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితులకు ఏమైపోతుంది దేశం పాట అద్దం పడుతోందన్నారు. పాట రచయిత అజయ్‌కుమార్, సింగర్ కోట అంజి, వైభవ్ ట్యూన్స్ టీమ్‌ను తమ్మినేని అభినందించారు. కార్యక్రమంలో నవ తెలంగాణ సీజీఎం ప్రభాకర్, సీఐటీయూ ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్, గుడిక రఘు, పద్మరాజు, చంద్రశేఖర్, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు బ్లాంకెట్ల పంపిణీ



మన్సూరాబాద్: రోడ్లపై నిద్రిస్తున్న పేదలు, వృద్ధులకు గిన్నిస్ బుక్ రికార్డ్ హోల్డర్ (4 టైమ్స్), రచయిత, సామాజిక కార్యకర్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ సోమవారం రాత్రి ఉచితంగా బ్లాంకెట్లను పంపిణీ చేశారు. మన్సూరాబాద్, నాగోలు, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట ప్రాంతాల్లో బ్లాంకెట్లను పంపిణీ చేశారు.